ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 05-10.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో తొలిసారిగా అభ్యర్థుల కలర్ ఫొటోలను ఉంచనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.

2. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్, మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి ప్రభుత్వం సంకల్పించిందని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

3. రాష్ట్రంలో మైనారిటి విద్యార్థుల వికాసానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

4. రాష్ట్రంలో రాగల మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**కేంద్ర ఎన్నికల సంఘం**

ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో తొలిసారిగా అభ్యర్థుల కలర్ ఫొటోలను ఉంచనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బిహార్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నుంచి ఈ విధానం అమలులోకి వస్తుందని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. బీహార్ లో నవంబర్ 22వ తేదీలోపు అసెంబ్లీ ఎన్నికలు పూర్తి చేస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. మొత్తం 243 స్థానాల్లో ఎన్నికల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు

పూర్తి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.  బీహార్ రెండు రోజుల పర్యటనలో అన్ని పార్టీల నాయకులతో సమావేశమైనట్లు ఆయన వెల్లడించారు.
డెస్క్

**వనపర్తి జిల్లా**

ప్రజలకు  నిష్పాక్షికంగా, నిజాయతీగా సత్వర   న్యాయం అందిం చాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థపై ఉందని  రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జులకంటి అనిల్ కుమార్ అన్నారు. పౌరులు, మహిళలకు సంబంధించిన చట్టాలు, వాటి వల్ల చేకూరే రక్షణల విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. వనపర్తిలో 20 ఎకరాల విస్తీర్ణంలో 81 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న జిల్లా కోర్ట్ భవన సముదాయానికి ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ వర్చువల్ గా  పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిసి మాధవి, జిల్లా న్యాయమూర్తి ఎమ్.ఆర్, సునీత, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ పాల్గొన్నారు.

**సౌండ్ బైట్ : జస్టిస్ అనీల్ కుమార్ జులకంటి**

**పిటిసి, వనపర్తి**

**కోల్డ్రిఫ్ సిరప్**

తెలంగాణలో కోల్డ్రిఫ్ దగ్గు నియంత్రణ సిరప్ పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. రాజస్థాన్  , మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 14 మంది చిన్నారులు ఇటీవల ఈ మందును స్వీకరించి ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ దీనిపై నిషేధ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ దగ్గు మందులో 42 శాతం విష రసాయనాలు ఉన్నట్లు పరిశోధనలో

వెల్లడయింది. ఇప్పటికే తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కేరళ రాష్ట్రాలు ఈ ఔషధాన్ని నిషేధించాయి.

డెస్క్

**ప్రజావాణి రద్దు**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున రేపు జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు. ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేస్తున్నామని, కోడ్ ముగిసిన తర్వాత యధావిధిగా ఈ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

పిటిసి, నిర్మల్/మెదక్

**పొన్నం ప్రభాకర్**

తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్, మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత మీదే ఆధారపడి ఉంటుందని, అలాంటి యువత మత్తు కోరల్లో చిక్కుకుంటే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని అన్నారు. ఎక్కడ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఉన్నా నార్కోటిక్స్ ద్వారా వాటిపై ఉక్కుపాదం మోపుతామని పేర్కొన్నారు.

డెస్క్

**గోదావరి తాగునీటి సరఫరా పథకం**

హైదరాబాద్ ప్రజలకు తాగు నీరు అందించే, గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2, ఫేజ్-3 ప్రాజెక్ట్ పనులను త్వరగా ప్రారంభించాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి అధికారులను

ఆదేశించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులను ఈరోజు ఆయన పరిశీలించారు.

డెస్క్

**అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

రాష్ట్రంలో మైనారిటి విద్యార్థుల వికాసానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి  అడ్లూరి లక్ష్మణ్ కుమార్  అన్నారు.  హైదరాబాద్, ఎర్రగడ్డలో మైనారిటి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ తో కలిసి ఆయన ఈరోజు ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మైనారిటి విద్యా రంగంలో సరికొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ప్రతి మైనారిటి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

ప్రెస్ నోట్

**బీసీ రిజర్వేషన్లు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ విచారణకు రానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తమ వాదనలు వినిపించడానికి లాయర్లను సంప్రదించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈరోజు సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్తున్నారు.

డెస్క్

**పిఎం కిసాన్ సమ్మాన్ నిధి బైట్**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తమకు పంట పెట్టుబడులకు ఎంతో ఉపకరిస్తున్నాయని, ఈ పథకం లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ పథకం లబ్దిదారైన రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడకు చెందిన మామిండ్ల లక్ష్మీరాజం తమ మనోభావాలను ఆకాశవాణితో పంచుకున్నారు.

**బైట్ ... మామిండ్ల లక్ష్మీరాజం**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**వాతావరణం**

రాష్ట్రంలో రాగల మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రంగారెడ్డి , హైదరాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. రేపు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

ప్రెస్ నోట్

**కేటీఆర్**

జంట నగరాల్లో బస్సు ఛార్జీల పెంపు నిర్ణయా న్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు పేర్కొన్నారు. సిటీ బస్సు ఛార్జీల లో ఒకేసారి 10 రూపాయలు పెంచ డమనేది ప్రజలుపై భారం మోపడమేనని ఆయన విమర్శించారు.

డెస్క్

**ఈ వేలం**

తెలంగాణ హౌసింగ్ బోర్డ్ ఆధ్వర్యంలో రేపటి నుంచి ఈనెల 10వ తేది వరకు జిహెచ్ఎంసి పరిధిలో శివారులో ఉన్న ఖాళీ ప్లాట్ల విక్రయాలను నిర్వహిస్తారు. చింతల్, నిజాంపేట్, నాంపల్లి, బాచుపల్లి, కూకట్ పల్లి, రావిర్యాలలో ఉన్న నివాస స్థలాలను, కమర్షియల్ ప్లాట్లను, అపార్ట్ మెంట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తారు.

డెస్క్